# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

బుధవారం | 29 | మే | 2024

పేజీలు: 5


## గణపురం గ్రామంలో నాటు తుపాకుల కలకలం

మే 28 ప్రజా జ్యోతి పెద్దఅడిషర్లపల్లి: నల్గొండ జిల్లా ఉమ్మడి పెద్ద అడిచర్లపల్లి మండలంలోని గణపురం గ్రామం సమీపంలో ఉన్న పెద్దమ్మ గుడిలో మూడు నాటు తుపాకులు లభ్యం అయ్యాయని స్థానికులు గుడి పూజారి గుడిపల్లి ఎస్సై నరసింహులు సమాచారం ఇవ్వగా హుటా హుటిన సంఘటన స్థలాలు చేరుకొని అక్కడ ఉన్నటువంటి తుపాకులను పోలీసులు స్వాధీనం పరుచుకున్నారు . గుడిపల్లి ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం పోలీసుల సమాచారం ఇచ్చిన పూజారితో వాగ్మూలం తీసుకొని పంచనమ చేసి మూడు నాటు తుపాకులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తూ ఎవరు అనుమానితులు ఇక్కడ పెట్టారని ఎస్సై నరసింహులు తెలిపారు పూర్తి వివరాలు త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు



## యథేచ్ఛగా అక్రమంగా చెరువు మట్టి దందా

**తొవ్వుకున్నోడికి తొవ్వుకున్నంత**

**నిత్యం వందల కొద్ది ట్రిప్పులు**

**నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్న అధికారులు**



మోతె మే 28 (ప్రజాజ్యోతి): యథేచ్ఛగా ఆగని అక్రమ మట్టి దందాతో అడ్డు అదుపు లేకుండా అక్రమగా మట్టి వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నీరేఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారాని గ్రామస్తులు ఆరోపించారు. ఇలా ఉండగా మండల పరిధిలోని హుస్సేనాబాద్ గ్రామ పరిధిలోని రెవెన్యూ 111 సర్వే నంబర్ గల జిల్లాల చెరువులో అక్రమంగా మట్టి చేస్తుండడంతో అదే గ్రామానికి చెందిన కొందరు నాయకులు ప్రభుత్వ అనుమతులు లేకుండా యథేచ్ఛగా జెసిబి సహాయంతో మట్టిని అక్రమ తవ్వకాలు జరుపుతున్నారు. అక్రమంగా మట్టి తవ్వకాలపై కొంతమంది గ్రామస్థులు గ్రామ పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా. అక్రమ మట్టిని నిలిపివేయడానికి ప్రయత్నించగా కొందరు ట్రాక్టర్ డ్రైవర్లు వారిపై వాగ్దానం చేశారు.దీనిపై పలువురుపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు. అక్రమంగా మట్టిని

..మిగతా 2లో




# కౌంటింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

భువనగిరి,మే 28 (ప్రజాజ్యోతి): కౌంటింగ్ నిర్వహణకుపకడ్బంది ఏర్పాట్లు చేయాలనీ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ లకు సూచించారు. మంగళవారం నాడు కౌంటింగ్ ఏర్పాట్లకు,సంబంధించి పార్లమెంటు నియోజకవర్గాల రిటర్నింగ్, అధికారులు, జిల్లాల కలెక్టర్లు పోలీస్ అధికారులతో ఆయన,వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షిస్తూ.జూన్ 4వ తేదీన పార్లమెంటు నియోజ కవర్గాల ఓట్ల లెక్కింపు సందర్భంగా చేపట్టాల్సిన చర్యల గురించి ఆయన పలు సూచనలు చేశారు.ర్యాండమైజేషన్ ద్వారా కౌంటింగ్ సిబ్బందిని కేటాయించాలని, కౌంటింగ్ రోజున ఉదయం, 6గంటల వరకు అందరూ ఓట్ల లెక్కింపు కేంద్రం వద్దకు చేరుకునేలా చూడాలని,ఈ మేరకు అభ్యర్థులు,వారి తరపున,హాజరయ్యే ఏజెంట్లకు కూడా సమాచారం అందిం చాలనిసూచించారు.ఉదయం 8,గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని, మొదటగా,పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపును ప్రారంభించాలని తెలిపారు.ఎలాంటి లోటు పాట్లకు,తావులేకుండా ఓట్ల లెక్కింపు కోసం అవస రమైన అన్ని సదుపాయాలు కౌంటింగ్ సెంటర్లో అందు బాటులో ఉండేలా,చర్యలు తీసుకో వాలని,ముఖ్యంగా విద్యుత్ అంతరాయం తలెత్తకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు.ఓట్ల లెక్కింపుపై సిబ్బందికి శిక్షణ తరగతుల సందర్భంగా స్పష్టమైన అవగా హన కల్పించాలని, ప్రశాంత, వాతావరణంలో పూర్తి పారదర్శకంగా,కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేలా పర్య వేక్షణ చేయాలన్నారు.ఓట్ల లెక్కింపునకు సంబంధించిన వివరాలను రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడించే సమయంలో తప్పిదాలకు తావులేకుండా జాగ్రత్తలు తీసు కోవాలని,కౌంటింగ్ సెంటర్ వద్ద పటిష్టమైన బందోబస్తుఏర్పాటు చేయాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్




హనుమంతు కే.జండగే,డిప్యూటీ పోలీస్ కమిషనర్,రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్లు,పి.బెన్ షాలోమ్,కే.గంగాధర్, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్,జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఉప ఎన్నిక పోలైన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రత

**జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములలో పూర్తి భద్రత ఏర్పాటు**

నల్లగొండ మే 28(ప్రజాజ్యోతి): బ్యూరో : ఈ నెల 27 (సోమవారం) జరిగిన వరంగల్-ఖమ్మం-నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్ అనంతరం పోలైన బ్యాలెట్ బాక్సులను నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ ల లో భద్రపరచడం జరిగింది. వరంగల్-ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్ట భద్రుల నియోజకవర్గం పరిధిలోకి వచ్చే 12 జిల్లాల నుండి వచ్చిన బ్యాలెట్ బాక్సులన్నింటిని అనిశెట్టి దుప్పలపల్లి గోదాంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో ఎన్నికల సంఘం పరిశీలకులు రాహుల్ బొజ్జ సమక్షంలో, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ఏజెంట్లు హాజరుకాగా, జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి చందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి ఆధ్వర్యంలో బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూములలో భద్రపరచడం జరిగింది. బ్యాలెట్ బాక్సులు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల వద్ద గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది., దుప్పలపల్లి

..మిగతా 2లో





# యథేచ్ఛగా అక్రమంగా చెరువు మట్టి దందా

**మొదటి పేజీ తరువాయి...**

తరలిస్తున్నారు. చర్యలు తీసుకోవల సిన మైనింగ్, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తుండడం వారికి ఎంత మేరకు మామూలు ముట్టాయో తెలిపేందుకు నిదర్శనం అంటున్నారు. మట్టి అక్రమ రవాణా పై ఉన్నతాధికారులు దృష్టి సారించి మట్టి మాఫియా ఆగడాలను నియంత్రించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్థులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు ప్రత్యేక చొరవ చూపి అనుమతి లేకుండా చెరువులో మట్టిని తవ్విన జెసిబి,ట్రాక్టర్లను సీజ్ చేసి అక్రమ తరలింపుకు అనాకట్ట వేయాలని రైతులు,గ్రామస్థులు కోరుతున్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నిక పోలైన బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రత



**మొదటి పేజీ తరువాయి...**

గోదాం మొత్తం పూర్తిగా స్థానిక పోలీస్ తో పాటు, సిఆర్పిఎఫ్ భద్రతలో ఉంచడం జరిగింది. సోమవారం ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత ఆయా జిల్లాల నుండి బ్యాలెట్ బాక్సులు దుప్పలపల్లి గోదాం కు చేరుకోగా వాటన్నిటినీ స్ట్రాంగ్ రూములలో ఉంచి ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వాటికి సీల్ వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డి ఎఫ్ ఓ రాజా శేఖర్,డి ఆర్ డి ఓ నాగిరెడ్డి, డిపిఓ మురళి,పి ఆర్ ఈ ఈ భూమన్న, ఎస్ బి డి ఎస్ పి రమేష్, బిజెపి నుండి ఎలక్షన్ ఏజెంట్ నాగం వర్షిత్ రెడ్డి,తీన్మార్ మల్లన్న ఏజెంట్ కాశీ, అభ్యర్థి రవి, బి ఆర్ ఎస్ నుండి అధికారిక ఏజెంట్ తదితరులు హాజరయ్యారు.



# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చింతలపాలెం మే 28 (ప్రజా జ్యోతి) :- రామాపురం (132/33 కేవీ) సబ్ స్టేషన్ లో మరమ్మత్తులు కారణంగా 33/11 కేవీ గుడిమల్కాపురం, దొండపాడు సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో నేడు అనగా (బుధవారం) ఉదయం 11 గంటల నుండి 5 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని చింతలపాలెం విద్యుత్ ఏఈ హరిక ఒక ప్రకటన లో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఉపాధి కూలీలకు 200 పని దినాలు, దినసరి కూలీ రూ.600 కల్పించాలంటూ ఎంపీడీఓకు వినతి



మిర్యాలగూడ, మే 28,( ప్రజా జ్యోతి ) : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు 200 పని దినాలు కల్పించాలని, రూ.600లు ప్రతి దినం వేతనం ఇవ్వాలని కోరుతూ స్థానిక ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ ఉపాధిలో పనిచేస్తున్న కూలీలకు రావలసిన పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలన్నారు. పనిచేస్తున్న కూలీలకు గతంలో వారం వారం డబ్బులు వచ్చేవని ఇప్పుడు నెలల తరబడి రాకపోవడం మూలంగా వ్యవసాయ కార్మికులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్ని ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో క్రమేపీ నిధులు తగ్గించడం మూలంగా పెద్ద ఎత్తున పెండింగ్ వేతనాలు పేరుకుపోయాయని వెంటనే డబ్బులు విడుదల చేసి కూలీలని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పనిచేసే చోట సౌకర్యాలు కల్పించడం లేదని నీడ,నీరు, మెడికల్ కిట్టు లాంటి వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని, అమలు కోసం1894 జీఓ ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత గ్రామపంచాయతీలకు అప్పగించడం జరిగినా ఎక్కడ కూడా సరిగ్గా అమలు కావడం లేదన్నారు రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఉపాధి హామీకి నిధులు కేటాయించి కూలీలను ఆర్థిక ఇబ్బందుల నుండి ఆదుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు.ఉపాధి హామీ చట్టం వచ్చిన నాటి నుండి దాని అమలు కోసం తీవ్రమైన కృషి చేస్తూ అటు ప్రభుత్వానికి, ఇటు వ్యవసాయ కార్మికులకు సేవలు అందిస్తున్న ఉపాధి హామీ సిబ్బందిని పర్మినెంట్ చేసి వారి వేతనాలు పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉపాధి సిబ్బందిని పర్మినెంట్ చేస్తామని, చెప్పిన నేటికీ ఐదు నెలలు గడుస్తున్నా పట్టించుకోకపోవడం దారుణమన్నారు. ఉపాధి కార్మికుల సమస్యలపై జూన్ 7న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని ధర్నాని జయప్రదం చేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు, జిల్లా సహాయ కార్యదర్శి గండమల్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డ బాల సైదులు. సుకన్య, హనుమంతు, అలివేలు, ఇంద్రపల్లి మారయ్య, పూలమ్మ పాల్గొన్నారు.

# దేశ ప్రజలను పక్కదారి పట్టిస్తున్న మోడీ వ్యాఖ్యలు

**ఎస్ వీరయ్య (సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు)**
**చెరుపల్లి సీతారాములు (సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు)**




భువనగిరి,మే 28 (ప్రజాజ్యోతి): దేశ ప్రజలను భారత దేశ ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యలు తప్పుదోవ పట్టిస్తు న్నాయని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి,వర్గ సభ్యులు ఎస్ వీరయ్య అన్నారు. మంగళవారం సుందరయ్య భవనంలో రాష్ట్ర కమిటీ సభ్యులు,బట్టుపల్లి అనురాధ అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ,దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధాని,నరేంద్ర మోడీ తప్పుడు మాటలు మాట్లాడుతూ దేశ ప్రజలను,తప్పు దోవ పట్టిస్తు న్నారని,నిజమైన చరిత్రను కనుమరుగు చేసి తప్పుడు చరిత్రలను దేశ ప్రజలకు బలవంతంగా రుద్దుతున్నారని వారు,ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా,దేశ ప్రధానిగా ఉండి మతాన్ని మతోన్మాదాన్ని ప్రేరేపించే విధంగా ఉపన్యా సాలు,చేయడం ప్రజలను రెచ్చగొట్టడం ఏమిటని వారు ప్రశ్నించారు.రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ నరేంద్ర మోడీ పరిపాలన సాగిందని 9 ఏళ్ల పరిపాలనలో రైతులు, కూలీలు,యువజనులు, విద్యార్థులు,మహిళలు అనేక తరగతుల ప్రజలు ఇబ్బందులు పడ్డారని,కార్మిక చట్టాలను కాలరాయడం,రైతులను పొట్ట కొట్టి నల్ల చట్టాలు తీసుకు రావడం,ఆకలి సూచీలో ఉన్నత స్థాయిలో నిలబెట్టడం, నిరుద్యోగాన్ని పెంచి పోషించడం, ఎదరికం రోజు రోజుకు పెంచడం, ధరల భారాన్ని అదుపు చేయలేక పోవడం బిజెపి పరిపాలనలోనే సాధ్యమైందని వారు అన్నారు. సెక్యులరిజాన్ని కాపాడవలసిన ప్రధాని స్థాయిలో ఉండి నరేంద్ర మోడీ చేసిన వాక్యాలు దేశ ప్రజల మధ్యన కులాల పేరుతో మతాల పేరుతో చిచ్చులు పెట్టే విధంగా అల్లర్లను ప్రేరేపించే విధంగా ఉన్నాయని వారు అన్నారు.నరేంద్ర మోడీ వ్యాఖ్యలు పదాన్ని స్థాయిలో లేవని దేశ ప్రజలు నరేంద్ర మోడీ వాఖ్యలను ఇప్పి కొట్టాలని వారు అన్నారు. అదేవిధంగా సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఎం గా అనేక సర్పంచ్ స్థానాలు కైవసం చేసుకునే విధంగా మన పని ఉండాలని,నిరంతరం ప్రజా సమస్యలను అధ్యయనం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆచరణ త్మకమైన ప్రణాళికను రూపొం దించుకొని ప్రజా సమస్యలపై గ్రామీణ స్థాయిలో పోరాటాలు, ఆందోళనలు చేయాలని వారు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సందిగ్దంలో పడిందని ప్రజా సమస్యలపై ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టి తక్షణం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రణాళిక తయారుచేసి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా పరిపాలన సాగించాలని వారు కోరారు. వీరితోపాటు సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్,రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు,మంగ నరసింహులు మాటూరు బాలరాజు,దోనూరు నర్సిరెడ్డి,దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు,మండల కార్యదర్శులు, సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ, తదితరులు పాల్గొన్నారు



## సకాలంలో నాణ్యమైన విత్తనాలు అందించి

# రైతు రుణమాఫీ చేయాలి: మామిడాల




రాజాపేట, మే 28 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను 75% సబ్సిడీతో ప్రభుత్వం అందించాలని వచ్చే జూన్ లోపే రైతు రుణమాఫీ చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు మామిడాల బిక్షపతి డిమాండ్ చేశారు. మంగళవారం రాజాపేట తహసీల్దార్ కార్యాలయం ముందు అఖిల భారత రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలోధర్నా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మామిడాల బిక్షపతి మాట్లాడుతూ రైతాంగానికి నకిలీ బెడద లేకుండా ప్రైవేట్ ఫర్టిలైజర్లు అమ్మే విత్తనాలు కాకుండా ప్రభుత్వమే సబ్సిడీపై ఎరువులు విత్తనాలు పెస్టిసైడ్స్ రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. అధికారంలోకి రాగానే రుణమాఫీ చేస్తానన్న ప్రభుత్వం నేటికీ అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు. జూన్ లోపే రైతు రుణమాఫీ చేయాలన్నారు. అలాగే సన్నాల కే బోనస్ అని ప్రకటించిన ప్రభుత్వం దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్లాలలో తడిసిన ధాన్యాన్ని సత్వరమే ప్రభుత్వం కొనుగోలు చేయాలని కోరారు. కొత్త రుణాలను సీజన్ ప్రారంభంలో రైతులకు బ్యాంకుల ద్వారా అందించేందుకు పాటుపడాలని కోరారు. పంటలకు సమగ్ర పంట బీమాను కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మామిడాల సోమయ్య, కళ్లెపు అడవయ్య ఇక్కిరి సహదేవ్, మామిడాల బల మల్లేష్, నేరేడు స్వామి, నీల అర్జున్, మారిజోడు సిద్దేశ్వర్ రెడ్డి , కట్టా సమరసింహారెడ్డి, ఇక్కిరిసిద్దులు తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ కు వినతి పత్రం అందజేశారు.



## ముత్యాలమ్మ తల్లిని దర్శించుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి

దేవరకొండ, మే 28, ప్రజా జ్యోతి: దేవరకొండ మండల పరిధిలో గల మాల్లద్ద ముత్యాలమ్మ తల్లిని నేడు మంగళవారం రోజున దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మరియు దూదిపాల శ్రీధర్ రెడ్డి .అనంతరం వారు మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని,భక్తి శ్రద్ధలతో అమ్మవారి అనుగ్రహం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, జెడ్పిటీసి సలహాదారులు మరియు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పసునూరి యుగేందర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మహేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండ జిల్లా రవాణా శాఖ కార్యాలయంలో ఏసీబీ సోదాలు

**ఆరుగురు ఏజెంట్లు అదుపులో**
**వివరాలు త్వరలోనే అందజేస్తామన్న ఏసీబీ డీఎస్పీ జగదీష్**
**పరారీలో మిగతా ఏజెంట్లు**
**నిర్మానిషంగా మారిన రవాణా శాఖ కార్యాలయం**



నల్లగొండ, మే 28, (ప్రజా జ్యోతి): నల్గొండ జిల్లా కేంద్రంలోని నల్లగొండ జిల్లా రవాణా కార్యాలయం లో ఏసీబీ అధికారులు మెరుపు దాడులు నిర్వహించారు. ఏసిబి అధికారులను చూసిన దళారులు పరుగులు తీశారు. ఏసీబీ డిఎస్పి జగదీశ్వర్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ శాఖలపై ఏసీబీ దాడులు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా నల్లగొండ జిల్లాలోని ఆర్టీవో కార్యాలయం లో సుమారు ఐదు గంటలకు పై సోదాలు నిర్వహించామని.. ఐదుగురు ఏజెంట్లు (దళారులు) లను అదుపులో తీసుకొని విచారణ చేస్తున్నామని తెలిపారు. గత కొన్ని రోజుల నుంచి ఆర్టీవో కార్యాలయం పై ఎన్నో రకాలుగా కంప్లైంట్లు వస్తున్నాయని వాటి దృశ్య దాడులు నిర్వహించమని తెలిపారు. వారి వద్ద నుంచి 12,500 రూపాయలు లభ్యమయ్యాయని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తామని బయట ఏజెంట్లకు కార్యాలయంలో ఎంట్రీ ఉండదని ఒకవేళ వారు కార్యాలయంలో ప్రవేశిస్తే తమకు కంప్లైంట్ చేయాలని లేదా టోల్ ఫ్రీ నెంబర్1064 కు సమాచారం అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 12 మంది బృందంతో సోదాలు నిర్వహించామని ఏసిబి డిఎస్పి జగదీష్ చందర్ తెలిపారు.

## నమిల ఊర చెరువు నుండి అక్రమంగా మట్టి తొలగింపు

**విచారణ చేపట్టిన ఐబి, పోలీసుఅధికారులు**




రాజాపేట, మే 28 (ప్రజా జ్యోతి)రాజాపేట మండలం నమిల రెవెన్యూ గ్రామ పరిధిలోని ఐబీ పరిధిలోని ఊర చెరువులో వందలాది ట్రిప్పుల మట్టిని అక్రమంగా తొలగించారు పోలీసు ఐబి అధికారులకు వచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం సంఘటన స్థలం వద్దకు వెళ్లి విచారణ చేపట్టారు. సమీప రైతు తన పొలంలోకి మట్టిని తరలించుకునేందుకు చెరువులో మట్టిని తీసినట్లు వారి ప్రాథమిక విచారణలో తేలింది.. ఎలాంటి అనుమతి లేకుండా చెరువు కట్టకు ప్రమాదం పొంచి ఉండేలా మట్టిని ఇష్టం వచ్చినట్లు తొలగించారని, ఈ విషయంపై ఐబీ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తూ అనుమానాలు రేకెత్తాల ప్రవర్తిస్తున్నారని రైతులు ఆరోపించారు. ఐబీ అధికారులపై మొదటి ముద్దాయిలుగా భావించి కేసులు నమోదు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

# ఎన్టీఆర్ పేదల పెన్నిధి

**టిడిపి మండల కన్వీనర్ అవ్వారు సుబ్బారావు**

సంస్థాన్ నారాయణపురం, మే 28, (ప్రజాజ్యోతి) : స్వర్గీయ నందమూరి తారక రామారావు పేద ప్రజల పెన్నిధి అని సంస్థాన్ నారాయణపురం మండల టిడిపి కన్వీనర్ అవ్వారు సుబ్బారావు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్టీ రామారావు 101వ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజలకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అవ్వారు సుబ్బారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని స్థాపించి 9 నెలల లోనే అధికారంలోకి వచ్చిన ఎన్టీ రామారావు పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టాడన్నారు. కూడు, గూడు, గుడ్డ అనే నినాదంతో పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. వారి అభివృద్ధి కోసం పనిచేశాడని తెలిపారు. మాండలిక వ్యవస్థను ప్రవేశపెట్టి, పటేల్ పట్వారి వ్యవస్థలను రద్దుచేసి పరిపాలనలో ప్రజల ముంగిటకు తీసుకువచ్చిన ఘనత ఎన్టీ రామారావు గారు అన్నారు. తెలుగుజాతి ఉన్నంతవరకు ఎన్టీ రామారావు జ్ఞాపకాలు, తెలుగుదేశం పార్టీ ప్రజల మధ్యనే ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో నీళ్ల జంగయ్య, డాక్టర్ కాటేపల్లి వెంకటేశం గౌడ్, నర్రె నరసింహ, బొల్లేపల్లి భగవంతు ,బొడ్డు పెళ్లి అంజయ్య, వావిళ్ళ సత్తయ్య, ముత్యాల బిక్షపతి, అప్పిడి మల్లారెడ్డి, జోషి బాబు, గోలి తదితరులు పాల్గొన్నారు.



## యావదాస్తిని పేదల ఉద్యమాల కోసం ధార పోసిన ధన్యజీవి కడియాల వెంకయ్య

**- సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు**



గరిడేపల్లి మే 28(ప్రజా జ్యోతి): తనకున్న యావదాస్తిని పేదల ఉద్యమాల కోసం ధారపోసిన ధన్యజీవి కడియాల వెంకయ్య అని సిపిఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గానుగుబండ గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు కడియాల వెంకయ్య వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గానుగుబండ ప్రాంతం లో కమ్యూనిస్టు పార్టీ విస్తరణ కొరకు వెంకయ్య చేసిన కృషి మరువలేనిదని, తనకున్న యావదాస్తిని కూడా పేదల ఉద్యమం కొరకు దార పోసిన ధన్యజీవి కామ్రేడ్ వెంకయ్య అని అన్నారు.గ్రామ సర్పంచ్ గా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశాడని అన్నారు. అదేవిధంగా తన జీవితం చివరి వరకు కమ్యూనిస్టు పార్టీ లో ఉండి, పేద ప్రజల పక్షాన పోరాడి అమరులైన కామ్రేడ్ కడియాల వెంకయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని కార్యకర్తలను కోరారు.ఈ కార్యక్రమం లో సిపిఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య,సిపిఐ గ్రామ కమిటీ సభ్యులు కట్టా నర్సింహారావు, ఈదర బిక్షం,మెండే సైదులు, ఈదా బుచ్చయ్య,గోధుమల ఈశ్వరాచారి,పోకల ఆంజనేయులు, సాంబయ్య, పంగ గోవిందు,తాళ్ల తిరపయ్య, నందిపాటి కాశయ్య, ఆకుల శ్రీను,ఈద చిన్న భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# టిజేయు మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**టిజేయు మండల అధ్యక్షునిగా వెంకటేశ్వర్లు ఎన్నిక**
**నూతన కమిటీ కి నియామక పత్రాన్ని అందజేస్తున్న జిల్లా అధ్యక్షుడు షానూర్.**

ఆలేరు,మే28, (ప్రజాజ్యోతి)...ఆలేరు పట్టణ కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ జర్నలిస్టు యూనియన్(టిజేయు) సభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి టిజేయు జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ షానూర్ బాబా విచ్చేసి నూతన కమీటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆలేరు మండల అధ్యక్షుడిగా చింతకింది వేంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా వంగరి శివకుమార్, ప్రధాన కార్యదర్శి గా గంగదారి శ్రవణ్, కోశాధికారి గా చింతకింది కృష్ణ, సహాయ కార్యదర్శి గా శనిగరం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు గా బోడ నరేష్, అంబికా లను ఎన్నుకొని వారికి నియామక పత్రాన్ని అందజేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల కోసం టిజేయు కృషి చేస్తుందని ,అందరూ ఐక్యతతో కలిసి పని చెయ్యాలని అన్నారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సన్మానించాడు.

# 108 లో ప్రసవించిన మహిళ... పండంటి బిడ్డకి జన్మనిచ్చిన తల్లి



గరిడేపల్లి మే 28(ప్రజా జ్యోతి): 108 లో ప్రసవించిన ఓ మహిళ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మంగళవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి లో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం అప్పన్నపేట గ్రామానికి చెందిన బత్తిని రామకృష్ణ శబరి దంపతులకు మొదటి కాన్పులో అమ్మాయి పుట్టగా, రెండవసారి ప్రెగ్నెంట్ కావడంతో అత్తగారింటి వద్దే ఉంటుందనీ, మంగళవారం ఉదయం 8:45 నిమిషాలకు పురిటి నొప్పులు రావడంతో 108 కు కాల్ చేశామన్నారు.వెంటనే స్పందించిన 108 సిబ్బంది అప్పన్నపేట చేరుకొని శబరి శబరి అత్త సైదమ్మలను తీసుకొని మిర్యాలగూడ వైపు తీసుకు వెళ్తుండగా గరిడేపల్లి దగ్గర మార్గమధ్యంలో పురినొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటి నాగరాజు, పైలెట్ రషీద్ లు చాకచక్యంగా వ్యవహరించడంతో శబరి మగ బిడ్డకు జన్మనివ్వగా వారిని నేరేడుచర్ల పిహెచ్సి కి తరలించారు.పరీక్షించిన అనంతరం తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నట్టు ఆస్పత్రి సిబ్బంది తెలిపారు.కాగా చాకచక్యంగా వ్యవహరించిన 108 సిబ్బందిని కుటుంబ సభ్యులు, పలువురు అభినందించారు.

# రైతులు విత్తన ప్యాకెట్లపై అవగాహన పెంచుకోవాలి

**తేదీలు లేని ప్యాకెట్లను రైతులు కొనుగోలు చేయవద్దు**
**షాపు యజమానులు నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి**
**పలు షాపులలో తనిఖీలు చేసిన అధికారుల బృందం**
**విత్తన పరిశీలన అధికారి వెంకటేశ్వరరావు హెచ్చరిక**



సంస్థాన్ నారాయణపురం, మే 28, (ప్రజాజ్యోతి) : రైతులు విత్తనాలు కొనే ముందు వాటిపై అవగాహన పెంచుకోవాలని విత్తన పరిశీలన జిల్లా అధికారి బి వెంకటేశ్వరరావు అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలంలో మంగళవారం విత్తన పరిశీలన అధికారుల బృందం ఆధ్వర్యంలో విత్తనాల షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా షాపులలోని వరి, పత్తి తో పాటు పలు రకాల విత్తనాల ప్యాకెట్లను పరిశీలించారు. ఇందులో కొన్నింటిపై తేదీలు ముద్రించలేనివి గుర్తించి వాటిని విక్రయించవద్దని సూచించారు. విత్తన ప్యాకెట్లు తయారీ తేదీ, విత్తన కాలం ముగింపు తేదీ, నాణ్యత ప్రమాణాల వివరాలు లేని వాటిని రైతులకు విక్రయించవద్దని షాపుల యజమానులను హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనే ముందు వాటిపై వివరాలు పూర్తిగా తెలుసుకొని కొనాలన్నారు. విత్తనాలపై రైతులు పూర్తి అవగాహన పెంచుకోవాలన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రసీదులను, ప్యాకెట్లను పంట దిగుబడి వచ్చే వరకు దాచుకోవాలని సూచించారు. సరియైన, నాణ్యమైన విత్తనాలను విక్రయించకుంటే షాపుల పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. షాపులలోని రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజు స్టాక్ బోర్డును షాపులో ప్రదర్శించాలన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూరు, సంస్థాన్ నారాయణపురం మండల వ్యవసాయ అధికారులు ముత్యాల నాగరాజు, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# తాత్కాలికంగా భవన నిర్మాణ పనులు నిలిపివేయాలి

**దేవరకొండ డివిజన్ పంచాయతీ అధికారి మోహన్ రావు**

నాంపల్లి, మే ,28(ప్రజా జ్యోతి):స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో దేవరకొండ పంచాయతీ అధికారి మోహన్ రావు ఉద్యోగ, ఉపాధ్యాయులు జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసిన సందర్భంలో పంచాయతీ అధికారి నల్లగొండ సెల్ ఫోన్ మెసేజ్ ఆధారంగా మంగళవారం ఉద్యోగ ఉపాధ్యాయులు మరియు అక్రమ నిర్మాణం చేపడుతున్న వారితో వారి దగ్గర ఉన్న డాక్యుమెంట్స్ ను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా మోహన్ రావు మాట్లాడుతూ నాంపల్లి మండలంలోని ఆల్ ఎంప్లాయిస్ భవన స్థలము 1976లో 360 చదరపు గజముల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని దానికి సంబంధించి గ్రామపంచాయతీ రివిజన్ రిజిస్టర్ లో అట్టి స్థలమును నమోదు చేయడం జరిగిందని,రిజిస్టర్ ప్రస్తుతం అందుబాటులో లేదని కార్యదర్శి వివరించండం జరిగింది. ఉద్యోగ, ఉపాధ్యాయ భవనం సంబంధించి 150 గదిలో స్థలము గ్రామపంచాయతీ ఆధీనంలో ఉందని తేల్చడం జరిగింది. అట్టి స్థలమును తమకు అప్పగించాలని మిగతా 210 గజంలో స్థలములు కూడా మాకు ఇవ్వాలని ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు గేర నరసింహ, కత్తి కృష్ణారెడ్డి, గాదెపాక రామచంద్రం మరియు సిలువేరు నారాయణ కోరారు. పంచాయతీ డివిజన్ అధికారి దేవరకొండ ఇరు వర్గాల వారి రికార్డు పరిశీలన చేసి రిపోర్టును జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించేంతవరకు తాత్కాలికంగా భవన నిర్మాణము నిలిపివేయాలని భవన నిర్మాణం చేపడుతున్న మంచుకొండ శ్రీను,వెలిజాల జ్యోతి మరియు పెరిక మహేష్ కు విచారణ చేసి కలెక్టర్ కి రిపోర్ట్ ఇచ్చేంతవరకు తాత్కాలికంగా పనులు నిలిపివేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అడ్వకేట్ ఆకుల వెంకటరమణ, ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు సీత వెంకటయ్య, దీవంత, విజయభాస్కర్, సిఆర్పి కేశవులు, భూతం శ్రీను మరియు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.





# పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్**
**ఎన్నికల ఓట్ల లెక్కింపు పై హైదరాబాద్ నుండి అదనపు సీఈవోలు సర్ఫ రాజ్ అహ్మద్, లోకేష్ కుమార్, డిప్యూటీ సి ఈ ఓ, పోలీస్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

నల్లగొండ మే 28(ప్రజాజ్యోతి): బ్యూరో :జూన్ 4వ తేదీ నిర్వహించనున్న పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా అన్ని జిల్లాలలో ఏర్పాట్లను జూన్ 1 లోపే పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. పార్లమెంటు ఎన్నికల ఓట్ల లెక్కింపు పై మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి అదనపు సీఈవోలు సర్ఫ రాజ్ అహ్మద్, లోకేష్ కుమార్, డిప్యూటీ సి ఈ ఓ, పోలీస్ అధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఓట్ల లెక్కింపు కేంద్రాలలో జిల్లా ఎన్నికల అధికారి తో పాటు, ఒక ఇన్చార్జి అధికారిని నియమించాలని, గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని, గుర్తించిన వారిని మాత్రమే కౌంటింగ్ కేంద్రంలోకి అనుమతించాలని, ఇందుకు సరైన విధంగా తనికి చేయాలని, కౌంటింగ్ కేంద్రంలోకి ఎలాంటి రికార్డెడ్ డివైస్ లను అనుమతించవద్దని, మీడియాకు మీడియా కేంద్రంలో ఎప్పటికప్పుడు రౌండ్ల వారిగా ఫలితాలు వెల్లడి చేసేలా అదనపు ఏఆర్వోలను నియమించాలని, మీడియాతో పాటు ప్రజలకు తెలిసే విధంగా ఎల్ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేయాలని, వివిధ రకాల ఫారాలను సమర్పించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు. అంతకుముందు అదనపు. సీఈ ఓ లు ఎన్నికల ఓట్ల లెక్కింపుకు సంబంధించి ఏర్పాటు చేయనున్న టేబుల్లు, రౌండ్లు, పోస్టల్ బ్యాలెట్, లెక్కింపు కేంద్రంలోకి అనుమతించేవారు, సీసీటీవీలు, రిపోర్టు లు, డిస్పే, తదిత అంశాలపై సూచనలు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా నుండి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, ఆర్డీఓ రవి, డిఎస్పి శివరాం రెడ్డి ఇతర అధికారులు, తదితరులు హాజరయ్యారు.



# పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలి

**సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్**





చిట్యాల మే 28(ప్రజాజ్యోతి): పెండింగ్ లో ఉన్న గ్రామపంచాయతీ వర్కర్స్ వేతనాలను సకాలంలో ఇప్పించి ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గం చిట్యాల లో మంగళవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ )ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్మికులు ఏండ్ల తరబడి తక్కువ వేతనాలతో పనిచేస్తున్నా సకాలంలో వేతనాలు అందించకపోవడం వల్ల అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ కార్మికులకు ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలుపరచాలని డిమాండ్ చేశారు. ఒక్కొక్క గ్రామ పంచాయతీ కార్మికునికి మూడు, నాలుగు నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని, సమ్మె కాలంలోని వేతనాలు కూడా ఇప్పటివరకు ఇవ్వకపోవడం విచారకరమని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు సకాలంలో పరిష్కరించకపోతే ఆందోళన చేపట్టాల్సి వస్తుందని నగేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులతో కలిసి స్థానిక యం పి డి ఓ యస్ పి జయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో వెలిమినేడు మాజీ యం పి టి సి మెంబర్ నెలికంటి నర్సింహా,గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు మహంకాల బాలమ్మ ,యూనియన్ నాయకులు వలిగొండ లింగయ్య, కాసర్ల యాదయ్య, ముదిగొండ లలిత, మహంకాళ సత్తెమ్మ ,మేడి లక్ష్మమ్మ, జయమ్మ, మీనమ్మ, మేడి అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతనివ్వాలి

**ఫోటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్**

**తోటి ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందజేత**

కోదాడ, టౌన్ మే 28 (ప్రజాజ్యోతి): ఫోటోగ్రాఫర్లకు ప్రభుత్వం చేయూతను అందించి ఆదుకోవాలని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం కోదాడ పట్టణంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఫోటోగ్రాఫర్ కు,హెదొరకుంట గ్రామానికి చెందిన మరొక ఫోటోగ్రాఫర్ కు ఆ సంఘ కుటుంబ భరోసా నిధి నుండి ఇరువురి కుటుంబాలకు పదివేల రూపాయల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ లను ప్రభుత్వం గుర్తించి ఆపదలో ఉన్న వారిని ఆదుకొని చేయూతను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ తోటి ఫోటోగ్రాఫర్లకు సహాయం చేద్దామనే ఉద్దేశంతో తెలంగాణ వ్యాప్తంగా కుటుంబ భరోసా అనే ఒక పథకాన్ని రూపొందించి తెలంగాణలో ఏ ఫోటోగ్రాఫర్ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న ఘనత తెలంగాణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ది ఫోటోగ్రాఫర్లు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేసుకుంటూ ఆపదలో ఉన్న తోటి ఫోటోగ్రాఫర్లను ఆదుకునేందుకు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కుంకుంట్ల. లాలు, కోదాడ అధ్యక్షులు పిల్లుట్ల. వెంకట్, ప్రధాన కార్యదర్శి మరికంటి లక్ష్మణ్, గొట్టం. రవి, నగేష్, ఉపేందర్, సప్తగిరి, కలర్ ల్యాబ్ వాసు, శ్రీరామ్, పద్మ ఆర్ట్ శ్రీను, ఎస్.ఎస్. శ్రీను, హరీష్ రమేష్ అహ్మద్ అశోక్ తదితరులు పాల్గొన్నారు...



# తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి ఎన్టీఆర్

చిట్యాల మే 28(ప్రజాజ్యోతి): తెలుగుజాతి గర్వించగల మహోన్నతవ్యక్తి దివంగత నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) అని తెలుగుదేశం పార్టీ గుండ్రాంపల్లి గ్రామశాఖ అధ్యక్షుడు బత్తుల వెంకటేశం గౌడ్, సీనియర్ నాయకుడు సీమ లింగయ్యలు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, పద్మశ్రీ, స్వర్గీయ నందమూరి తారకరామారావు 101వ జయంతి వేడుకలను చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు, అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు పేదలకు కూడు, గూడు, గుడ్డ అవసరాలను గుర్తించి సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్ళు అన్న మాటను త్రికరణ శుద్ధిగా నమ్మి తెలుగుదేశం పార్టీని స్థాపించిన తొమ్మిది నెలలకే అధికారం చేపట్టి, వెనుకబడిన కులాలలో రాజకీయ స్ఫూర్తిని రగిలించిన మహనీయుడు ఎన్టీఆర్ అని గుర్తుచేసుకున్నారు. రాష్ట్రంలో పటేల్, పట్వారీ వ్యవస్థను రద్దు చేశాడని తెలిపారు. సమ సమాజ స్థాపనకు పునాది వేసి వారికి రిజర్వేషన్లు కల్పించి, గెలిపించి, పదవులను కట్టబెట్టిన ప్రజా నాయకుడు అని పేర్కొన్నారు. ప్రజల వద్దకే పాలన కోసం రెవెన్యూ మండలాలు, మండల పరిషత్ లను ఏర్పాటు చేశారన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో సగం వాటా, పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం, పక్కా ఇళ్లు, విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు, రాజకీయాల్లో ఉన్నత స్థానాలను కల్పించాడని వివరించారు. పేదల అభ్యున్నతి, సంక్షేమమే పరమావధి అని చాటిన అభ్యుదయవాది ఎన్టీఆర్ తెలుగు జాతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు, అభిమానులు బొడిగె విజయ్ కుమార్, బండ అంజయ్య, చెరుకు స్వామి, గోపగోని నర్సింహా, బుస్సు మధుసూధన్, మండలోజు శ్రీనివాసచారి, రాచకొండ వెంకటేశం, మస్కు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎం ఎన్టీఆర్ జయంతి వేడుకలు



నాంపల్లి, మే,28(ప్రజాజ్యోతి): ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షులు నందమూరి తారక రామారావు 101వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షురాలు మొగుదాల పార్వతమ్మ ఆధ్వర్యంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ సీఎం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షురాలు మీడియాతో మాట్లాడారు. ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను, ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంగి మహేష్, ఉపాధ్యక్షులు మేకల యాదగిరి, తెలుగు యువత మండల అధ్యక్షులు దానబోయిన నరేష్, నాయకులు, పార్టీ కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ కరుణ సాగర్ రెడ్డి మృతి తీరని లోటు



మోతె మే 28 (ప్రజాజ్యోతి): మంగళవారం మండల పరిధిలోని బుర్కచర్ల గ్రామ పంచాయతీకి చెందిన మాజీ సర్పంచ్ దాచేపల్లి కరుణ సాగర్ రెడ్డి మృతి తీరని లోటు అని మోతె మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు శీలం అన్నారు.అనంతరం అయన పార్థివ దేహానికి బిఆర్ఎస్ నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామం శాఖ అధ్యక్షులు కొండా వెంకన్న, గోల్ తండ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, మండల నాయకులు మిక్కిలినేని సతీష్ బాబు, మండల మహిళా అధ్యక్షురాలు శోభ రాణి, యాదగిరి రెడ్డి, మారయ్య, నరసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నాగారం మే 28 ప్రజా జ్యోతి: నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మంగళవారం శ్రీ శ్రీ శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 29 వ వార్షిక ఉత్సవాలు ఘనంగా ప్రారంభించారు. ఈ ఉత్సవాలు నేటి నుండి మూడు రోజులపాటు నిర్వహించినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు పచ్చ తోరణం పుట్ట బంగారం తీసుకురావడం తీర్థనైనము గణపతి పూజ పుష్యాహ వాక్నము అఖండ దీపారాధన అంకురారోపణం ప్రధాన కలశ స్థాపన మండపారాధన అగ్ని ప్రతిష్ట తీర్థ ప్రసాద వితరణ లాంటి కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ మేడోజో పోతులూర ఆచారి ప్రధాన కార్యదర్శి మేడోజు రామ బ్రహ్మాచారి ఉపాధ్యక్షులు



బొల్లు వీరయ్య నాయుడు ఆకుల వెంకటయ్య గౌడ్ కోశాధికారి ఆకుల శ్రీనివాస్ గౌడ్ సహాయ కార్యదర్శిలు మేడోజు ఆంజనేయులు చారి బానోజు పోతులూర ఆచారి ఆర్గనైజర్ మామిడి సత్యనారాయణ భక్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అవమానంతో వ్యక్తి ఆత్మహత్య



పెన్ పహాడ్ ప్రతినిధి మే 28 (ప్రజాజ్యోతి): భూవివాదం లో వ్యక్తి తిట్టాడని అవమాన భారంతో సూసైడ్ నోటు రాసి జేబులో పెట్టుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెన్ పహాడ్ మండల పరిధిలోని మాచారం ఆవాస ప్రాంతమైన అనిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన చింతరెడ్డి శేఖర్ రెడ్డి (40) ఈనెల 23న తనసొంత భూమిని కొలిచేందుకు సర్వేయర్ల ను పిలిపించి భూమిని కొలిపిస్తుండగా మాచారం ఎస్సీ కాలనీకి చెందిన ఇటికల శ్రీను పెద్దమనిషిగా వ్యవహరిస్తూ భూమిని కొలవడానికి వచ్చిన సర్వేయర్ ను,శేఖర్ రెడ్డిని బూతులు తిడుతూ దూషించడంతో అవమానానికి లోనై ఇంట్లో సీలింగ్ ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని తండ్రి జగదీశ్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సూసైడ్ నోట్ ను స్వాధీనం చేసుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు